క్లుప్తంగా

నేడు ఉచితంగా కంటి పరీక్షల శిబిరం

నల్లగొండ టౌన్ : తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి ఒంటి గంట వరకు వనస్థలిపురం మాక్సి విజన్ మహాలక్ష్మి కంటి ఆస్పత్రి వారు యూటీఎఫ్ కార్యాలయంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నూకల జగదీశ్‌చంద్ర, ప్రధాన కార్యదర్శి పందిరి శ్యాంసుందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని రిటైర్డ్ ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా కొరివి శంకర్

కనగల్ : జి.యడవల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొరివి శంకర్ గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. ఆ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బీజేపీ ఇంటింటి ప్రచారం

కనగల్ : మండల కేంద్రంతోపాటు దర్వేశిపురం గ్రామంలో గురువారం గడప గడపకు బీజేపీ కార్యక్రమాన్ని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా బుడుమర్లపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు పంతంగి సైదులు శ్రీనివాస్ గౌడ్ సమక్షంలో బీజేపీలో చేరాడు. బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షం, మాదగోని సాయన్న తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి మద్దతు

నల్లగొండ టౌన్ : డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ఐదో వార్డుకు చెందిన పలువురు యువకులు ఆమెను కలిసి మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీని అధికారంలోకి తీసుకురావడంలో యువత కీలక పాత్ర పోషించాలని కోరారు.

మునుగోడు టికెట్ కాంగ్రెస్‌కు ఇవ్వాలని వినతి

మునుగోడు : అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కాంగ్రెస్ పార్టీకి ఇవ్వాలని, పొత్తులో భాగంగా సీపీఐ కి ఇవ్వొద్దని కోరుతూ గురువారం పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు గాంధీ భవన్‌లో టీ పీసీసీ కార్యనిర్వాహక కార్యదర్శి మహేష్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ, నాంపల్లి, మునుగోడు, నారాయణపురం మండలాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బీత వెంకటేష్, ఆంజనేయులు, దీప ప్రవీణ్ రెడ్డి, సక్క వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అక్రమ కట్టడాలు కూల్చివేత

మునుగోడు : మండల కేంద్రంలోని నల్లగొండ, చండూరు రోడ్డులో ప్రభుత్వ భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలతోపాటు ప్రధాన రహదారి దుకాణాల వెనుక భాగంలో నిర్మించిన అక్రమ కట్టడాలను గురువారం గ్రామ పంచాయతీ అధికారులు కూల్చివేశారు. పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ కార్యదర్శి మురళి తమ సిబ్బందితో జేసీబీల సహాయంతో మూడు ప్రాంతాల్లోని అక్రమ కట్టడాలను కూల్చి వేయించారు.

కాంగ్రెస్ గెలుపునకు సైనికుడిలా పనిచేయాలి

శాలిగౌరారం : రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుడిలా పనిచేయాలని టీ పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శాలిలింగోటంలో గల ఓ ఫంక్షన్‌హాల్‌లో గురువారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కార్యకర్తల శిక్షణ శిబిరంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఉప్పలంచ గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిశీలన

మాడుగులపల్లి : మండలంలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని గురువారం నల్లగొండ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి పరిశీలించారు. ఇందుగుల గ్రామంలోని పోలింగ్ కేంద్రాన్ని శాలిగౌరారం సీఐ రాఘవరావుతో కలిసి పరిశీలించారు. డీఎస్పీ వెంట ఎస్ఐ నరేష్ కుమార్ ఉన్నారు.

వామపక్షాలు బలపర్చిన అభ్యర్థులకు సహకరించాలి

నల్లగొండ టౌన్ : వామపక్ష పార్టీలు మద్దతు తెలిపిన అభ్యర్థులకు ప్రజలు సహకరించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి కోరారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విశ్వనాథుల లెనిన్‌బాబు, ఎండీ యూసూఫ్, తాళ్ల గాలయ్య, వీరయ్య, సునిత, కౌసల్యానాయక్ పాల్గొన్నారు.

'పాత్రికేయులపై దాడులు పెరిగాయి'

నార్కట్‌పల్లి : కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పాత్రికేయులపై దాడులు పెరిగాయని సీపీఎం నాయకుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. గురువారం నార్కట్‌పల్లి మండల పరిధిలోని ఏపీ లింగోటంలో సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి చెరుకు పెద్దులు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, గాలి నరసింహ, బయన్న, కొప్పు శ్రవణ్, ఐలయ్య, నన్నెసాయబ్ పాల్గొన్నారు.

అర్హులకు అందని 'గృహలక్ష్మి'!

- అనర్హులను ఎంపిక చేశారని ఆరోపణలు
- మొదటి విడతలో తమకు అవకాశం కల్పించాలని నిరుపేదల వేడుకోలు


రాంరెడ్డిపల్లిలో పూరి గుడిసె ఎదుట నిరుపేద

మర్రిగూడ : పేదింటి కల సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం అర్హులకు అందడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. మర్రిగూడ మండల వ్యాప్తంగా 20 గ్రామ పంచాయతీలు, 25 ఆవాస ప్రాంతాల్లో 417 మందిని గృహలక్ష్మి లబ్ధిదారులుగా మొదటి విడతలో గుర్తించి ఇటీవల ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. వెంకేపల్లి ముంపు గ్రామం కావడంతో ఆ గ్రామానికి గృహలక్ష్మి పథకం వర్తింపజేయలేదు.

ఏళ్ల తరబడి పూరి గుడిసెల్లోనే..

గృహలక్ష్మి పథకానికి ఆగస్టు చివరి వారంలో రెవెన్యూ అధికారులకు పలువురు దరఖాస్తు చేసుకున్నారు. సెప్టెంబర్‌లో అధికారులు అర్హులను గుర్తించేందుకు సర్వే నిర్వహించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో అర్హుల జాబితా రూపొందించారు. ఇటీవల ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు. అయితే నిరుపేదలను ఆదుకోవాలని ప్రభుత్వం గృహలక్ష్మి పథకం తీసుకొస్తే, కొందరు స్థానిక నాయకులు మాత్రం ఇష్టానుసారంగా అనర్హుల పేర్లను మొదటి విడత జాబితాలో చేర్చారని పలువురు ఆరోపిస్తున్నారు. ఏళ్ల తరబడి పూరి గుడిసెల్లో కాలం వెల్లబుచ్చుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో స్థానికంగా ఉండని వారికి, పక్కా భవనం నిర్మించుకున్న వారి పేర్లు కూడా ఈ జాబితాలో చేర్చారని ఆరోపిస్తున్నారు.

నిర్వాసితుల ఆందోళన

మునుగోడు ఉప ఎన్నికకు ముందు శివన్నగూడ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందించేందుకు చొరవ చూపుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ మంత్రులు హామీ ఇచ్చినట్లు భూ నిర్వాసితులు పేర్కొంటున్నారు. అయితే గృహలక్ష్మి పథకంలో తమకు అవకాశం కల్పించకపోవడం పట్ల భూ నిర్వాసితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి అనర్హులను జాబితా నుంచి తొలగించి అర్హులకు అవకాశం కల్పించాలని నిరుపేదలు కోరుతున్నారు.

గుడిసె పై కవర్లు కప్పాం



ఏళ్ల తరబడి తాటికమ్మలు కప్పిన ఇంటిలోనే నివసిస్తున్నాం. ఐదారేళ్లకు ఒకసారి ఆ కమ్మలు మార్చుకుంటూ వస్తున్నాం. వానాకాలంలో కురుస్తుండడంతో కమ్మలపై కవర్లు కప్పాం. ఎండకు ఆ కవర్లు కూడా చిరిగిపోయాయి. మాలాంటి పేదవారికి గృహలక్ష్మి పథకంలో అవకాశం కల్పించాలి.

– కొత్త పార్వతమ్మ, రాంరెడ్డిపల్లి

గుడిసెలోనే జీవిస్తున్నాం



దాదాపు 20 ఏళ్ల నుంచి పూరి గుడిసెలోనే జీవిస్తున్నాం. మమ్మల్ని గుర్తించి గృహలక్ష్మి పథకాన్ని ఎందుకు అందించరు.. మేము ఊర్లో ఉండడం లేదా.. మాకు గృహలక్ష్మి పథకానికి అర్హత లేదా.. మాకు మొదటి విడతతో గృహలక్ష్మి పథకంలో ఇల్లు కట్టుకోవడానికి అవకాశం కల్పించాలి.

– మేతరి లచ్చయ్య, లెంకలపల్లి

అర్హులు అధైర్యపడవద్దు



అర్హత ఉండి మొదటి విడత జాబితాలో పేర్లు రాని వారు అధైర్యపడవద్దు. రెండో విడతలో వారందరికీ గృహలక్ష్మి పథకంలో ఇల్లు అందిస్తామని ఇటీవల ఎమ్మెల్యే కూడా ప్రొసీడింగ్ కాపీలు అందజేస్తున్న సమయంలో తెలిపారు. అర్హులకు తప్పకుండా గృహలక్ష్మి ఇళ్లు వచ్చేలా చూస్తాం.

– మెండు మోహన్‌రెడ్డి, ఎంపీపీ, మర్రిగూడ

బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

- నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల

నల్లగొండ : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి కోరారు. కనగల్ మండలంలోని రేగట్టె గ్రామానికి చెందిన 30 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గురువారం నల్లగొండలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీం పాషా, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు అయితగోని యాదయ్య, ఎంపీటీసీ, పాలకూరి పుష్ప వెంకటేశం, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కడారి కృష్ణయ్య, మాజీ జెడ్పీటీసీ ఎర్రోళ్ల సంజీవ, గోలి నవీన్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో సిరిగిమల్ల వెంకటరమణ భోగరాజు నవీష్ అంతా సతీష్ సిరిగిమల్ల శ్రీధర్, భోగరాజు అంజయ్య, సిరిగిమల్ల మల్లేష్, బొమ్మపల్లి సైదులు తదితరులు ఉన్నారు.

ఉచిత వైద్యశిబిరం

నల్లగొండ టౌన్ : ఎంవీఎన్ ట్రస్టు ఆధ్వర్యంలో ఐఎంఏ సహకారంతో జిల్లా కేంద్రంలోని సత్యవతి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో గురువారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థో సర్జన్ డాక్టర్ మల్లు అరుణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆహార అలవాట్లను మార్చుకుని, నడక, స్విమ్మింగ్ చేయడం వల్ల ఆర్థోరైటీస్‌ను నియంత్రణలో ఉంచవచ్చన్నారు. ఈ శిబిరంలో ట్రస్టు కార్యదర్శి పుచ్చకాయల నర్సిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ సత్యవతి హాస్పిటల్ వారు ఉచితంగా వైద్యశిబిరం నిర్వహించడం అభినందనీయమన్నారు. డాక్టర్ రాంమనోహర్‌రెడ్డి, డాక్టర్ చైతన్య, బ్రహ్మణి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

బూత్ కమిటీల ఎన్నిక

చిట్యాల : ఉరుమడ్ల, వట్టిమర్తి, నేరడ, చిన్నకాపర్తి, బోయగుబ్బ గ్రామాల బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బూత్ కమిటీలను చిట్యాల మండల బీఆర్ఎస్ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఆవుల అయిలయ్య, కల్లూరి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఉరుమడ్ల ఇన్‌చార్జ్‌లుగా ఆడేపు భిక్షం, ఉయ్యాల మల్లేష్, సుంకరబోయిన నర్సింహ, చిన్నకాపర్తి ఇన్‌చార్జ్‌లుగా భాగం శేఖర్, కారింగు సంపత్ కుమార్, పెర్క రాజు, బోయగుబ్బ ఇన్‌చార్జ్‌గా గుత్తా శ్రీనివాస్, శివకుమార్, నేరడ ఇన్‌చార్జ్‌లుగా చిర్రగోని శ్రీశైలం, కర్నాటి హరి, రామచంద్రం, వడ్డెపల్లి వెంకటయ్య, వట్టిమర్తి ఇన్‌చార్జ్‌లుగా మేడి కృష్ణయ్య, నరేందర్‌రెడ్డి, భిక్షంరెడ్డిలను ఎన్నున్నారు.

భూ కుంభకోణంపై విచారణ జరిపించాలి


కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న జర్నలిస్టులు

నల్లగొండ టౌన్ : నీలగిరి పట్టణం గొల్లగూడ రెవెన్యూ పరిధిలోని 370, 371 సర్వే నంబర్లలో గల ప్రభుత్వ భూమిని క్రమబద్ధీకరణ జీఓ పేరుతో తప్పుడు రికార్డులు సృష్టించి కాజేసిన వ్యక్తులతోపాటు వారికి సహకరించిన అధికారులపై విచారణ జరిపించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని నల్లగొండ జర్నలిస్టు హౌజింగ్ సొసైటీ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం సొసైటీ ఆధ్వర్యంలో పలువురు జర్నలిస్టులు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ భూ కుంభకోణానికి బాధ్యులైన అధికారులపై చట్టరీత్యా చర్యలు తీసుకుని క్రమబద్ధీకరణను వెంటనే రద్దు చేసి నిరుపేద జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. స్పందించిన కలెక్టర్ కర్ణన్.. వెంటనే విచారణ జరిపించి నివేదిక ఇవ్వాలని అదనపు కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు కోటగిరి దైవాదీనం, గార్లపాటి కృష్ణారెడ్డి, ఫయిమొద్దీన్, జయశంకర్, అంజయ్య, మహేందర్‌రెడ్డి, కట్ట సుధాకర్, భాస్కర్, వెల్లమళ్ల రమేష్‌బాబు, దోటి శ్రీనివాస్, నాగరాజుతో పాటు పలువురు జర్నలిస్టులు, కెమెరామెన్‌లు, ఫొటోగ్రాఫర్లు ఉన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ సంబరాలు


నల్లగొండ : అరోరా పాఠశాలలో బతుకమ్మ వేడుకల్లో ఉపాధ్యాయులు


లిటిల్ ఫ్లవర్ స్కూల్లో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


నకిరేకల్ : పాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో బతుకమ్మ వేడుకలు


నల్లగొండ : బతుకమ్మ ఉత్సవాల్లో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు


నల్లగొండ రూరల్ : అప్పాజిపేట హైస్కూల్‌లో బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న విద్యార్థులు


చిట్యాల : కేటీఎస్ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు


నల్లగొండ : బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న ఏకలవ్య పాఠశాల విద్యార్థులు

పలుచోట్ల నగదు, మద్యం పట్టివేత

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని నల్లగొండ చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా రూ.7,30,000 నగదు పట్టుబడిందని ఎస్ఐ సైదబాబు తెలిపారు. గురువారం నల్లగొండ చౌరస్తాలో తనిఖీ చేస్తుండగా మండలంలోని చిన్నతుమ్మలగూడెం గ్రామానికి చెందిన యానాల నర్సిరెడ్డి వాహనంలో రూ..6 లక్షలు ఉండడంతో స్వాధీనం చేసుకున్నామని, అదేవిధంగా చిప్పలపల్లి గ్రామానికి చెందిన బల్లెం ఏశమ్మ వాహనం తనిఖీ చేయగా రూ.లక్షా 30 వేలు ఉండడంతో స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పంచనామా చేసి స్వాధీనం చేసుకున్నామని వివరించారు. ఎల్లారెడ్డిగూడెంలో బెల్ట్ షాపులో 10 లీటర్ల మద్యం దొరకడంతో సీజ్ చేసినట్లు తెలిపారు.

చిట్యాల : చిట్యాల పట్టణ సమీపంలో గురువారం నిర్వహించిన వాహనాల తనిఖీల్లో లక్షా యాభై మూడు వేల నగదు పట్టుకుని సీజ్ చేసినట్లు చిట్యాల ఎస్ఐ రవి తెలిపారు. చిట్యాల పట్టణంలోని జాతీయ రహదారిపై రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న విద్యార్థి బద్దుల నర్సింహనాయుడు వద్ద లక్షా యాభై మూడు వేల రూపాయల నగదు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఆ నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని తిప్పని యల్లారెడ్డికి చెందిన బెల్ట్ దుకాణంలో 8 కాటన్ల బీర్లు, 15 లీటర్లు మద్యం, పస్నూర్ గ్రామానికి చెందిన నజీర్ బెల్ట్ దుకాణంలో 2 కాటన్ల బీర్లు 4 వేల విలువ చేసే మద్యం బుధవారం రాత్రి నాంపల్లి సివిల్ పోలీసులు పట్టుకుని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ లచ్చిరెడ్డి గురువారం తెలిపారు. అదేవిధంగా నేరళ్లపల్లి గ్రామానికి చెందిన చాపల శ్రీను నాంపల్లి ఎస్‌బీఐ ఏటీఎంలో రూ.55 వేలు తీసుకొని వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. ఆధారాలు లేకపోవడంతో నగదు సీజు చేసి చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

శాలిగౌరారం : వల్లాల గ్రామ శివారులో ఓ మద్యం బెల్టు షాపులో పోలీసులు గురువారం సాయంత్రం తనిఖీ చేశారు. రూ. 17230 విలువ కలిగిన మద్యం బాటిళ్లను గుర్తించి సీజ్‌చేసి బెల్టుషాపు నిర్వాహకురాలు కట్టగూరి నాగమ్మపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ సతీష్ తెలిపారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించాలి


పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే వీరేశం

కేతేపల్లి : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్‌కు అన్ని వర్గాల ప్రజలు అండగా ఉండి ఆదరించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం కోరారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ గ్రామానికి చెందిన ఎనిమిదో వార్డు సభ్యుడు ఆలకుంట్ల లింగయ్యతోపాటు 50 కుటుంబాలకు చెందిన వారు గురువారం వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వీరేశం మాట్లాడుతూ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించినట్లయితే నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. కాంగ్రెస్‌లో చేరినవారిలో ఆలకుంట్ల సైదులు, ఆలకుంట్ల ముత్యాలు, ఆలకుంట్ల వెంకన్న, కొడిదల వెంకన్న, ఆలకుంట్ల యాదయ్య, గోగుల యాదయ్య తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కె.శ్రీనివాస్‌యాదవ్, ఎంపీపీ పెరుమాళ్ల శేఖర్, మాజీ సర్పంచి ఎస్‌కే.లతీఫ్, గుత్త మాధవరెడ్డి, గాజుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని బహిష్కరించిన ఎంపీటీసీలు


సమావేశం నుంచి బయటకు వస్తున్న సభ్యులు

చండూరు : ఎంపీపీ పల్లె కళ్యాణి అధ్యక్షతన జరిగే సమావేశాలకు దూరంగా ఉంటామని 9 మంది ఎంపీటీసీలు గురువారం సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ పల్లె కళ్యాణి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీటీసీలు మాట్లాడుతూ తమను పట్టించుకోకుండా అనేక ఇబ్బందులకు గురిచేసిన ఎంపీపీ పదవిలో కొనసాగడానికి అనర్హురాలని అన్నారు. ఎంపీపీపై తమకు విశ్వాసం లేదని ఆమె అధ్యక్షతన జరిగే సమావేశంలో పాల్గొనలేమని ఎంపీటీసీలు సమావేశాన్ని బహిష్కరించారు.

ఎంపీపీ రాజీనామా చేయాలి..

ఎంపీపీ పల్లె కళ్యాణి పూర్తిగా అవగాహన రాహిత్యంగా పనిచేస్తున్నారని ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గౌరిగే సత్తయ్య అన్నారు. చండూరు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం వివిధ గ్రామాల ఎంపీటీసీలతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఎంపీపీపై అవిశ్వాస తీర్మానం పెడితే దొడ్డిదారిన స్టే తెచ్చుకుని కొనసాగుతున్నారని అన్నారు. ఎంపీటీసీల మద్దతు లేని ఎంపీపీ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాగా ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభమైయినప్పటికీ ఎంపీటీసీలు గంట ఆలస్యంగా రావడంతో 12 గంటలకు సమావేశం ప్రారంభించారు. సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించినవారిలో నాతాల వనజ, కావలి మంగమ్మ, పెందోట వెంకటమ్మ, పల్లె వెంకన్న, తిప్పర్తి లక్ష్మమ్మ, గౌరిగే సత్తయ్య, చేపూరి యాదయ్య, అవ్వారు గీతాశ్రీనివాస్, చెరుపల్లి భాస్కర్ ఉన్నారు.

బీఆర్ఎస్‌కు మద్దతు ఇస్తాం

నార్కట్‌పల్లి : నల్లగొండ జిల్లాలో మాలలు బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారని, సీఎం కేసీఆర్ ఎవరికి బీ ఫాం ఇస్తారో వారిని గెలిపించేందుకు కృషి చేస్తామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లె పరమేష్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మాల మహానాడు మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా ఉపాధ్యక్షుడు సంద సురేందర్, కేతారపు గోవర్ధన్, అల్లె సారయ్య, బాజ హేమంత్, మాదాసు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

మోసపూరిత హామీలతో మోసపోవద్దు

నకిరేకల్ : రానున్న ఎన్నికల్లో మోసపూరిత హామీలకు ప్రజలు మోసపోవద్దని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు డేవిడ్ కుమార్ అన్నారు. నకిరేకల్‌లోని యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో గురువారం జరిగిన ప్రజాసంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు సాగర్, రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జ్వాల వెంకటేశ్వర్లు, అంబటి చిరంజీవి, నాయకులు పజ్జూరి ఉపేంద్ర, మామిడోజు వెంకటేశ్వర్లు, సిలివేరు జానయ్య, అంబటి వెంకటేషం, రావుల లింగయ్య, పసుపులేటి సోమయ్య, చెరుకు సైదులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మెడికల్ కళాశాలకు మృతదేహం అప్పగింత

నల్గొండ టౌన్: పట్టణంలోని బీటీఎస్‌కు చెందిన లక్ష్మారెడ్డి(88) అనారోగ్యంతో దుప్పలపల్లిలోని వృద్ధాశ్రమంలో మృతిచెందారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్(ఐఎంఏ) నీలగిరి బ్రాంచ్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించడంతో లక్ష్మారెడ్డి మృతదేహాన్ని ఖననం చేయకుండా అతడి కుటుంబ సభ్యులు వెంకటరెడ్డి, నరేందర్‌రెడ్డి, వినోద్‌రెడ్డి గురువారం నల్లగొండలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనితారాణి, డాక్టర్ పుల్లారావు, డాక్టర్ రమేష్, డాక్టర్ పుష్పలత ఉన్నారు.


మృతదేహాన్ని అప్పగిస్తున్న కుటుంబ సభ్యులు

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

నకిరేకల్ : నకిరేకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థినులు 2023 మార్చి ఇంటర్ పరీక్షల్లో ప్రతిభ కనబర్చి కేంద్ర విద్యాశాఖ ఇచ్చే జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ మల్లారెడ్డి తెలిపారు. పెండ్యాల మహేశ్వరి, సుంకరి ఉదయశ్రీ, నర్సింగ్ లలిత ఎంపికయ్యారని వివరించారు.

'ఉపాధి హామీ పథకానికి నిధులు పెంచాలి

నల్లగొండ రూరల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి తగిన నిధులు కేటాయించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం నల్లగొండ ఎంపీడీఓ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండంపల్లి సరోజ పాల్గొని మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో అమలు చేయాలని కోరారు.అనంతరం కార్యాలయ సూపరింటెండెంట్ రవీందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ మండల అధ్యక్షుడు కట్ట అంజయ్య, కార్యదర్శి గోలి నర్సింహ, శ్రీను, చంద్రయ్య, యాదయ్య పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళి

నల్లగొండ : సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం నల్లగొండలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లాక్ టవర్ సెంటర్‌లోని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు బండమీది అంజయ్య, ఏకోనారాయణ, చేపూరి, సతీష్‌కుమార్ జీనుగు జ్యోతి, వెంకట్‌రెడ్డి, కత్తి భాస్కర్, కవి గాయకుడు అంబటి వెంకన్న, ఓరుగంటి కిషన్, బండమీది స్వామి, సాయిరెడ్డి, కొరుపోలు ప్రభాకర్‌రెడ్డి, సిలుములు దశరథ జోగు వెంకటేశ్వరు, కందిమల్ల వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టివేత

కట్టంగూర్: అక్రమంగా ట్రాలీ వాహనంలో తరలిస్తున్న పీడీఎస్ బియ్యాన్ని కట్టంగూర్ మండల కేంద్రంతో విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిపై గురువారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకొని సీజ్ చేశారు. సూర్యాపేట నుంచి హైదరాబాద్ వైపు అక్రమంగా తరలిస్తున్న 40 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని కట్టంగూర్ మండల కేంద్రంలో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకొని తమకు అప్పగించారని సివిల్ సప్లయ్ డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి తెలిపారు. వాహనంలో ఉన్న ఎస్‌కే రహీం, భూపతి శంకర్‌పై కేసు నమోదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

పనిచేసిన వారిని గుర్తించాలి

నకిరేకల్ : పార్టీ కోసం కష్టపడిని వారినే అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని కాంగ్రెస్ నేత దైద రవీందర్ కోరారు. నకిరేకల్ మండలం ఓగోడు గ్రామంలో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ తనకే వస్తుందన్న నమ్మకం ఉందన్నారు. ఈ సమావేశంలో నాయకులు గార్లపాటి రవీందర్ రెడ్డి, దూలం సోమయ్య, రంగు వీరయ్య, రాంబాబు, రాచకొండ వెంకన్న, నాగ మహేష్, ఆకుల గోపి, సందీప్ చింత శేఖర్, సురేష్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.